

19 వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

ఆదివారం,18 జనవరి 2026

8 పేజీలు


## ముగిసిన సంక్రాంతి సంబరాలు

# జోరుగా కోడి పందాలు

**- జూద క్రీడల్లో చిన్నారులు - విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు**





**ఏలూరు,ఉమ్మడి ప.గో జిల్లా సూర్య బ్యూరో :** సాంప్రదాయాల సంక్రాంతి సంబరాలు ఘనంగా ముగిశాయి.రైతుల తొలిపంట చేతి కొచ్చిన ఆనందంలో కుటుంబ సభ్యులంతా కలిసి నూతన వస్త్రాలు,పిండివంటలు, ముగ్గులపోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించు కోవడం అనాదిగా వస్తున్న ఆచారం. దేశ విదేశాల్లో ఉన్న కుటుంబ సభ్యులందరూ స్వగ్రామాలకు చేరుకొని వారం రోజులపాటు ఆత్మీయ కలయికలతో అను బంధాలను పెనవేసుకొని ఆత్మీయ సంబరాలు చేసుకుంటూ ఆనందోత్సాహాలతోజరుపుకోవడం ఆనవాయితీ.అయితేఇదిరానురాను కోడిపందాలు, జూద క్రీడలకు నెలవుగామారింది. సంక్రాంతి సంబరాలు అంటేనే కోడి పందాలు,గుండాట,కోసాట,బహిరంగంగా మద్యంసేవనం, మాంసాహార వంటకాలు కోడిపందాలబరులు దగ్గర దర్శనమిస్తున్నాయి.ఫ్లడ్లైట్ల వెలుగులో పలువురు ప్రజాప్రతినిధులు, కొంతమంది తెలంగాణ నాయకులు దగ్గరుండి మరి కోడిపందాలు నిర్వహించారు. పశ్చిమ గోదావరి జిల్లాలో దాదాపుగా 400 నుండి 450 కోట్ల రూపాయల లావాదేవీలు జరిగినట్లు అంచినా వేయవచ్చు. కాగా బరుల చుట్టూ కార్లు, మోటారు సైకిళ్ల పార్కింగ్ లు, ఫ్లడ్లైట్ల వెలుగులో పంద్యా ఫ్లడ్లైట్ల వెలుగులో పందాలు, కూలర్లు, ఏసీల పెద్ద ఫ్యాన్లు, తదితర ఏర్పాట్లు చూస్తే కోడిపందాలు ఎంత ఆర్భాటంగా, ఎంతో సందడిగా ,పార్టీల కతీతంగా ముఖ్య నాయకులు, ముఖ్యంగా అధికార పార్టీ నాయకులు, కూటమి నాయకులు ఆందోత్సాహాలతో పాల్గొన్నారనేది విధితమవు తోంది. కొన్నిబరుల్లో మహిళలు కూడాపాల్గొనడం గమనార్హం. రాత్రింబవళ్లు ఏలూరు,పశ్చిమగోదావరి జిల్లాలో జరిగిన సంక్రాంతి సాంప్రదాయ కోడి పందాల్లో కొంత మంది తల్లి తండ్రులు మూడేళ్లు కూడా సరిగ్గా నిండని చిన్న పిల్లలకు కోడి పందాలు




- తరువాయి 2లో..

## కొత్త అల్లుడుని ఘనంగా సత్కరించిన

# 'కోనా' కుటుంబం

**- 1,116 రకాల పిండివంటలతో అల్లుడికి విందు భోజనం**



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్;** గోదావరి జిల్లాలో సాంప్రదాయాలకు పెద్దపీఠ వేస్తూ పండుగ వాతావరణంలో అల్లుళ్లను గౌరవిస్తూ ఉంటారు. కొత్త అల్లుళ్లను సంక్రాంతి పండగకు ఇంటికి పిలిచి పలు రకాల పిండి వంటలతో అల్లుళ్లను గౌరవిస్తారు.ఉంగుటూరు మండలం కైకరం గ్రామానికి చెందిన కోన శ్రీనివాస్ సోదరుడు కోన హనుమాన్ కుమార్తె శ్రీజ ను తాడేపల్లిగూడెం నారాయణ రాజా వారి కుమారుడు నారాయణ సంజయ్‌తో మూడు నెలల క్రితం వివాహం జరిపించారు.నేడు కొత్త అల్లుడను వియ్యాలవారిని కైకరం గ్రామానికి పిలిసి 1116 రకాల పిండి వంటలతో వారిని సత్కరించి గౌరవించి బంధువులకు గ్రామస్తులకు తాము తయారుచేసిన పిండివంటలను పంచిపెట్టారు. సాంప్రదాయ పద్ధమైన పిండివంటలు వివిధ రకాల తీపివస్తువులు పరిపూర్ణ శాఖా హారమైన వంటకాలతో బియ్యపు వారిని అల్లుడిని సత్కరించారు. సాంప్రదాయానికి పెద్ద పీఠం వేస్తూ

- తరువాయి 2లో..

# మండవల్లిలో ఎన్‌టిఆర్ విగ్రహావిష్కరణ





**మండవల్లి,మేజర్‌న్యూస్ :** మండవల్లి గ్రామం నందు తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలోముఖ్య అతిథులుగా అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణరాజు,రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్‌కొనకళ్ళనారాయణ,శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్,జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి),జిల్లా బిజెపి అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్,మాజీ ఎమ్మెల్సీ కమ్మీల విటల్‌రావు పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో వివిధ మండలాలతెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,గ్రామ పార్టీ అధ్యక్షులు, వివిధ హోదాలలో ఉన్న కూటమి పార్టీల నాయకులు, కూటమి పార్టీల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పట్టాదారు పాస్ పుస్తకాల జారీకి

# రైతుల సహకరించాలి

- భూ రికార్డులు మార్పు చేసేందుకు వీలు లేకుండా డిజిటలైజేషన్
- తప్పులు ఉంటే సంబంధిత అధికారిని బాధ్యులను చేస్తూ చర్యలు





**ఉండి,మేజర్‌న్యూస్ :** భూరికార్డులను ఎవరూ మార్పుచేసేందుకువీలులేకుండాఆధునిక పరిజ్ఞానంతో డిజిటలైజేషన్ ప్రక్రియనురాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని దీనికి రైతుల సహకారం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ చదలవాడనాగరాణి పేర్కొన్నారు.ఉండి మండలం పాములపర్రు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం రైతులతో ఏర్పాటుచేసిన గ్రామసభలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి రైతులతో ముఖాముఖి మాట్లాడి భూసమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా జిల్లాకలెక్టర్ చదలవాడనాగరాణి మాట్లాడుతూ మీభూమి.. మీ హక్కు కార్యక్రమంలో రాజముద్రతో ముద్రించిన తప్పులులేని పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు అందించేందుకు, క్షేత్రస్థాయిలో మీ సమస్యలను తెలుసుకోవడానికి అధికారులతో, రైతులతో సమావేశం కావడం జరిగిందన్నారు.

- తరువాయి 2లో..

# 'మన్యం'లోనూ కత్తులు దూస్తున్న పందేం కోళ్లు!

- చేతులు మారుతున్న లక్షల రుపాయిలు
- ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు బేఖాతర్
- చూసిచూడనట్టు వదిలేసిన పోలీసులు



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగ సందర్భంగా పోలవరం (రంపచోడవరం) నూతన జిల్లా పరిధిలో ఏజెన్సీ ప్రాంతంలోను కోడి పందేలు జోరుగా సాగుతున్నాయి. అనేక ప్రాంతాల్లో కోడి పందేలు నిర్వహించడానికి ప్రత్యేకంగా బరులు ఏర్పాటు చేసి సందండిగా నిర్వహిస్తున్నారు. కోడి పందేలు అనేక చోట్ల జరుగుతున్నా పోలీసులు చూసిచూడనట్టుగా వదిలేయడంతో పందేం రాయిళ్లు రాత్రింబవళ్లు కోడిపందేలు యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. కోడిపందేలతో పాటు గుండాట, చిత్తులాట (పేకాట) సైతం నిర్వహిస్తున్నారు. సంక్రా ంతికి ముందు ఎటువంటి జూదాలు నిర్వహించకూడదని, ఒకవేళ ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరికలు చేశారు. కోడి పందాలు గుండాట పేకాట తదితర జూద క్రీడలతో ఏజెన్సీ ప్రాంతంలో పలు ప్రాంతాలు సందడిగా మారాయి. కోడి పందేలు, గుండాట, ఇతర జూదాలు నిర్వహించడానికి సంబంధించి భారీగా ముడుపులు చెల్లించి నిర్వాహకులు ఎటువంటి ఆటంకం లేకుండా చేసుకున్నట్టు సమాచారం. కాగా సంక్రాంతి పండుగలు వెళ్లిపోయినా ఏజెన్సీ ప్రాంతంలో కోడి పందేలు జోరు మాత్రం ఇంకా అనేక చోట్ల కొనసాగుతోంది.

# స్వర్ణ గ్రామ సచివాలయాలలో సమయపాలన తప్పనిసరి

- డిప్యూటి ఎంపిడిఓ వై.శ్రీహరి



**పెద్దాపురం రూరల్,మేజర్ న్యూస్ :** స్వర్ణ, గ్రామ సచివాలయాలలో సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలని, పెద్దాపురం మండల స్వర్ణ గ్రామాధికారి వై.శ్రీహరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు ఎంపిడిఓ కె.వి.సూర్య నారాయణ సూచనల మేరకు మండలంలోని స్వర్ణ గ్రామ సచివాలయాలలో సిబ్బంది సమయ పాలన విధిగా పాటించాలని, ఆదేశాలు జారీ చేసినట్లు మండల స్వర్ణ గ్రామాధికారి వై.శ్రీహరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ పనితీరు పర్యవేక్షణకు, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాల వ్యవస్థ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని, ప్రజలకు మరింత వేగంగా సేవలు అందేలా, చర్యలు చేపట్టడంతో పాటు గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులకు సమయ పాలన తప్పనిసరి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని, ఇకపై ఆలస్యంగా విధులకు హాజరైతే ఆరోజు వేతనంలో కోత విధించడం జరుగుతు ందని, స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉద్యోగుల పనివేళలు నిర్ణయించడం జరిగిందని, సిబ్బంది ఖచ్చితంగా నిబంధనలు పాటిస్తూ, విధులు నిర్వహించాలని ఆయన తెలిపారు.

పెద్దాపురం మండలంలోని 22 సచివాలయాల పరిధిలో 208 మంది సచివాలయాల ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని, కావున ప్రతీ స్వర్ణ గ్రామ సచివాలయ ఉద్యోగి తు.చ తప్పకుండా విధులు నిర్వహించాలని, మండల స్వర్ణ గ్రామాధికారి వై.శ్రీహరి సూచించారు. మండలంలో ప్రతీరోజు రెండు మూడు సచివాలయాలను తాను పరిశీలించడం జరుగుతుందని, కావున విధుల నిర్వహణలో సచివాలయాల ఉద్యోగులు ఎటువంటి అలసత్వం వహించరాదని ఆయన సూచించారు.

# తూర్పుగోదావరి జిల్లాలో జనవరి 19 నుంచి 31 వరకు "పశు ఆరోగ్య శిబిరాలు"



- ప్రత్యేక ప్రచారం
- గోడ ప్రతులు ఆవిష్కరణ
- ఇంచార్జి కలెక్టర్ మేఘా స్వరూప్

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** పశువుల ఆరోగ్య పరిరక్షణ, ఉత్పాదకత పెంపు, వ్యాధుల నివారణ లక్ష్యంగా జనవరి 19 నుండి 31, 2026 వరకు జిల్లాలోని పశుపాలక రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినట్లు తూర్పు గోదావరి ఇంచార్జి జిల్లా కలెక్టర్ (ఎఫ్ ఎ సి) / జిల్లా జాయింట్ కలెక్టర్ వై.మేఘాస్వరూప్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన "పశు ఆరోగ్య శిబిరాలు" ప్రత్యేక ప్రచార గోడ పత్రికలను శనివారం రాజమహేంద్రవరం కలెక్టరేట్‌లో ఇంచార్జి జిల్లా కలెక్టర్ వై. మేఘా స్వరూప్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మేఘా స్వరూప్ మాట్లాడుతూ, ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు జిల్లాలోని అన్ని గ్రామాల్లో గ్రామస్థాయిలో పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. పశుపాలక రైతుల పశువులు ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఈ శిబిరాల్లో పాలిచ్చే పశువులు, దూడలు, గొర్రెలు, మేకలకు డీవార్మింగ్ (పురుగుమందుల పంపిణీ), గొర్రెల మశూచి టీకాలు, కోళ్లకు మరియు బాతులకు టీకాలు వేయడం, అలాగే ఉచిత పశు వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పశువుల ఆరోగ్యం మెరుగుపడి రైతులకు ఆర్థికంగా లాభం చేకూరుతుందని ఇంచార్జి కలెక్టర్ పేర్కొన్నారు.

జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. టి. శ్రీనివాస రావు మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో ఉదయం 8.00 గంటల నుండి పశు ఆరోగ్య శిబిరాలు ప్రారంభమవుతాయని తెలిపారు. పశుపాలక రైతులు తమ పశువులను శిబిరాలకు తీసుకొచ్చి ఉచిత పశు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఓ ఎల్. అప్పలకొండ, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. టి. శ్రీనివాస రావు, ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డా. కె. సత్యనారాయణ తదితర అధికారులు పాల్గొన్నారు.

## కొత్త అల్లుడుని ఘనంగా సత్కరించిన 'కోనా' కుటుంబం

మొదటిపేజి తరువాయి

ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కోన శ్రీనివాస సోదరులు తెలియజేశారు. పలు రకాల పదార్థాలను ప్రత్యేకంగా కోన ఇంటివారు ఆడపడుచుల సహకారంతోటే తయారు చేయడం విభిన్న రుచులుగా ఉండడం చాలా ఆనందదాయకమని సంజయ్ తెలియజేశాడు.

## శనివారం ఘనంగా శ్రీ సత్యదేవుని ప్రాకార సేవ

**అన్నవరం, మేజర్ న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో శనివారం కావడంతో ఘనంగా శ్రీ స్వామివారి ప్రాకార సేవ నిర్వహించారు. ముందుగా అర్చకులు సత్యదేవుని అనంతలక్ష్మి అమ్మ వారీ ఉత్సవ మూర్తులను వివిధ రకాల పుష్పాలతో అలంకరించి తిరుచ్చి వాహనంపై ఆశీనులను గావించి వేద పండితుల మంత్రోచ్ఛరణ భక్తుల నామస్మరణతో మంగళ వాయిద్యాల నడుమ ఆలయం చుట్టూ ముమ్మారు ప్రదక్షిణ గావించారు. ఈ ప్రాకార సేవ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ అధికారులు, ఆలయ సూపర్డెంట్లు మరియు దేవస్థానం సిబ్బంది, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన పట్టాదారు పాస్ పుస్తకాల జారీకి రైతుల సహకరించాలి

మొదటిపేజి తరువాయి

రాష్ట్ర ముఖ్యమంత్రి రెవిన్యూ,భూ సమస్యలను నిర్దిష్టమైన సమయంలోగా పరిష్కరించాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా పట్టాదారు పాస్ పుస్తకంలలోగల క్యూఆర్ కోడ్ లను వివరిస్తూ వాటిని స్కాన్ చేసినట్లయితే పట్టాదారు వివరములు, భూమి వివరాలు విస్తీర్ణం, స్కెచ్,రూట్ మ్యాప్, శాటిలైట్ ఇమేజి కూడా చూసుకొనవచ్చునని కలెక్టర్ రైతులకు వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో రెండు గ్రామాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ ప్రక్రియను చేపట్టిందని, పశ్చిమ గోదావరి జిల్లా ఉండి నియోజకవర్గంలో ఉండి మండలం పాములపర్రు గ్రామం, కాళ్ల మండలం కొమ్మనపల్లి గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. పాములపర్రు గ్రామంలో 496 ఖాతాలను క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు ఏమైనా ఉంటే సరిచేసి ఫిబ్రవరి నెలలోపుగా పాస్ పుస్తకాలనుఅందజేయడం జరుగుతుందని రైతులుఈకార్యక్రమానికి సహకరించాలన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ పట్టాదారు పాసుపుస్తకాలు అందజేసే రైతులు ఖాతాలను స్వయంగా పరిశీలించి పేరుపేరునా రైతులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు.అలాగే అడంగల్ వన్-బి పరిశీలించారు. జాబితాలోని వివరాలను, ఆన్లైన్లోనే వివరాలను సరిపోల్చి రెవెన్యూ అధికారులకు పలు సూచనలు చేశారు.

- రాజముద్రతో పాస్ పుస్తకాలు : కమ్మల ధనలక్ష్మి,పాములపర్రు

నేను కొన్నేళ్లుగా వ్యవసాయమే జీవనాధారంగా బతుకుతున్నాను. గతంలో రాజకీయ నాయకులు ఫోటోలు, తప్పులతో ఉన్న పుస్తకాలు కొన్ని గ్రామాల్లో అందించారు.దీనిపై రైతుగా ఎంతగానో ఆందోళన చెందాను.మా గ్రామంలో ఇంతవరకు ఒక పుస్తకం కూడా అందుకో లేదు. గతంలో తప్పులను సరిచేసి, రాష్ట్ర ప్రభుత్వం రాజముద్రతో ఉన్న కొత్త పాస్ పుస్తకాలను అందుకోనున్నడం చాలా సంతోషంగా ఉంది. రైతుల భూములకు భద్రత కల్పిస్తామని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుంది అన్నారు. ఈ కార్యక్రమంలో భీమవరం ఆర్డీవో కే.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్ నాగార్జున, సర్పంచ్ కేసన శాంతకుమారి, వీఆర్వో డి.వెంకటేశ్వరరావు,ఇన్చార్జి పంచాయతీ సెక్రటరీ ఏ.శ్రీనివాసరావు,ఎంపీడీవో ఎం.వి.ఎస్ శ్రీనివాస్, ఎంపీటీసీ వెంకటేశ్వరరావు, మండల సర్వేయర్ రత్నవల్లి, రైతులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన సంక్రాంతి సంబరాలు జోరుగా కోడి పందాలు

మొదటిపేజి తరువాయి

వేదికగా జూదాలను పరిచయం చేసారు,తమ పిల్లతో మూడు ముక్కలాటల్లో పాల్గొని పిల్లలను తమ వొళ్ళో కూర్చో బెట్టుకుని జూదాలు ఆడేవిధానం తొలిసారి పరిచయం చేసారు, వీరవాసరం మండలం కొణితివాడ గ్రామంలో ఏర్పాటు చేసిన'కోరుకల్లు' కోడిపందాల బరివివాదాలకు కేంద్రబిందువు గా మారింది. సంక్రాంతి సంబరాల పేరిట ఏర్పాటు చేసిన ఈ బరిలో జూదం హద్దులు దాటడమే కాకుండా, పసివాళ్ళను సైతం జూదంలోకి లాగుతుండటం స్థానికంగా తీవ్ర ఆందోళన రేకెత్తిస్తోంది. సాధారణంగా పెద్దలకు మాత్రమే పరిమితం కావాల్సిన కోడిపందాల బరుల్లో మైనర్లు దర్శనమివ్వడం విస్మయానికి గురిచేస్తోంది. పాఠశాలకు వెళ్ళాల్సిన వయసులో పిల్లలు తమ పాకెట్ మనీని పట్టుకొని బరిలో పేకాతో పందాలు కాస్తూ కనిపించడం అక్కడి దారుణ పరిస్థితులకు అద్దం పడుతోంది. జిల్లాలో చాలా చోట్ల జరిగిన భారీ పందాలలో ఎన్ ఆర్ ఐ మహిళలు అక్కడ సంపాదించి ఇండియా లో మూడు రోజులు జరిగిన కోడి పందాలలో పెద్ద ఎత్తున డబ్బు సంచులతో వచ్చి బెట్టింగ్ లు కట్టి కొంత మంది గెలిచారు,ఎక్కువ మంది ఓటమి పాలై ఖాళీ సంచులతో తిరిగి కారుల్లో పయన మయ్యారని సమాచారం. మొత్తం మీద ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో దాదాపుగా 400 కోట్ల రూపాయల పైచిలుకు కోడిపందాలలో చేతులు మారాయని చెప్పవచ్చు. తాడేపల్లిగూడెం లోని ఒక బరిలో,ఒక పందెంలో 1 కోటి 50 లక్షలు పందెంలో ఒకరు గెలుచుకున్నారనే వార్తను బట్టి ఏలూరు జిల్లాలో 150 నుండి 200 కోట్ల రూపాయలు, పశ్చిమగోదావరి జిల్లాలో దాదాపుగా 2005 కోట్ల రూపాయలు పైచిలుకు ఆర్థిక లావాదేవీలు జరిగినట్టు సమాచారం. అయితే ఇతర జిల్లాలతో పోలిస్తే సంక్రాంతి సంబరాలు, కోడి పందాలు, ఇతర జూధ క్రీడలు ప్రశాంతంగా ముగియటం విశేషం. కోడి గెలిచిందా? హైకోర్టు ఉత్తర్వులు అమలు అయ్యాయా? అధికార యంత్రాంగం, పోలీసులు అమలు చేశారా? ప్రజా ప్రతినిధులు చేయడానికి అవకాశం ఇచ్చారా? అనే అంశాలను పరిశీలిస్తే సాంప్రదాయ సంక్రాంతి సంబరాలు ప్రతి ఏటా జరిగినట్లుగానే జోరుగా జరిగాయి.

# సాల్మన్ హత్యకు బాధ్యత వహించి సిఎం,హెూం మంత్రి రాజీనామా చేయాలి

**– నేషనల్ దళిత జేఏసీ చైర్మన్ పెరికె వరప్రసాదరావు డిమాండ్**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** పల్నాడులో మంద సాల్మన్ హత్యకు ముఖ్యమంత్రి, హెూం మంత్రి బాధ్యత వహించి రాజీనామా చేయాలని నేషనల్ దళిత జేఏసీ చైర్మన్ పెరికె వరప్రసాదరావు డిమాండ్ చేశారు. రాజకీయ కక్షలతో ఎంతమంది ప్రాణాలను బలితీసుకుంటారు ? ముఖ్యమంత్రి, పదవిలో ఉండి కూడా రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఇన్ని అరాచకాలకు పాల్పడతారా ? మీ కక్షల పాలన ఫలితంగా గురజాల నియోజకవర్గం పిన్నెల్లి గ్రామానికి చెందిన మా వైసిపి దళిత కార్యకర్త, పేదవాడు అయిన మందా సాల్మన్ హత్యకు గురైన ఘటనపై మీరు ఏం సమాధానం చెప్తారు? అనారోగ్యంతో ఉన్న తన భార్యను చూడ్డానికి సాల్మన్ సొంత గ్రామానికి వెళ్తే ఇనుప రాడ్లతో కొట్టి హత్యచేస్తారా? పైగా సాల్మన్‌పైనే తప్పుడు ఫిర్యాదు పెట్టిస్తారా ? ఇలాంటి దారుణాలు చేయడానికా మీరు అధికారంలోకి వచ్చింది ? అని ప్రశ్నించారు. ఈ ఘటన ముమ్మాటికీ సోలాభం కోసం దళితులను భయభ్రాంతులకు గురి చేయటం కోసమే కొంతమంది పోలీసులు ద్వారా చేస్తున్న, చేయిస్తున్న రాజకీయ హింసాత్మక దాడుల పరంపరలో భాగమే. ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా,మీరు అజమాయిషీ చెలాయిస్తూ,ఊళ్లో మీకు గిట్టని వారు ఉంటే చంపేస్తామని మీ వాళ్లు, పిన్నెల్లి గ్రామం నుంచి వందలకొద్దీ దళితలు కుటుంబాలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారు. ఇదొక్కటే కాదు, అసెంబ్లీ ఎన్నికలు ముగిసింది మొదలు ఇలాంటి ఎన్నో ఘటనలు పల్నాడు సహా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతూనే ఉన్నాయి. ఇంత జరుగుతున్నా సిగ్గులేకుండా మారణకాండను ప్రోత్సహించారని ఆరోపించారు.ఇలాంటి ఘటనలకు మీరు మూల్యం చెల్లించాల్సి ఉంటుంది.ఏది విత్తుతారో అదే రేపు పండుతుందన్నది ఎప్పుడూ అధికారంలో మీరే ఉండరు అని నేషనల్ దళిత జేఏసీ చైర్మన్ పెరికె వరప్రసాదరావు హెచ్చరించారు.

## వరి పంటలో సస్యరక్షణ చేపట్టాలి : ఏవో శివశంకర్



**చాట్రాయి,మేజర్ న్యూస్** వరి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ శాఖ అధికారి శివశంకర్ రైతులకు సూచించారు ప్రస్తుత రబీ సీజన్లో 500 ఎకరాలలో వరి పంట సాగు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మండలంలో కమర్షియల్ ,సీడ్ మొక్కజొన్న పంట ఎనిమిది వేల ఎకరాలలో సాగు చేస్తున్నారని తెలిపారు. మొక్కజొన్న పంట వేసిన రైతులు యూరియా తగిన మోతాదులో మాత్రమే వాడాలన్నారు. వరి నాట్లు వేసే ముందు మడిలో నారు తీసిన తర్వాత కట్టలు మొనలు తుంచటం ద్వారా కాండం తోలుచు పురుగు గుడ్డు లక్ష్యాలను నియంత్రించవచ్చు అన్నారు. మరిన్ని సలహాలు సూచనలకు రైతులు వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలన్నారు.

## అబ్బురపరిచే విధంగా అమ్మాయి ముగ్గు



**చాట్రాయి,మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగ అంటే మహిళలు ఎంతో ఇష్టంగా మక్కువతో తమ ఇంటి ముంగిట ముగ్గులు వేయటం చూస్తాం. చాట్రాయి మండలం చనుబండ గ్రామంలో ఒక ఇంటి వద్ద అమ్మాయి దీపం పట్టుకుని నడిచి వెళుతున్నట్లు వేసిన ముగ్గు అందరినీ ఆకర్షింప చేస్తుంది. అమ్మాయి ముగ్గు వేసి రంగులు దిద్దారు. ఇది ఎంతో అందంగా ఉండటంతో పాటు అమ్మాయి దీపం పట్టుకుని నిజంగానే నడిచి వెళుతుందా అనే విధంగా తీర్చిదిద్దారు. ఆకర్షణీయంగా ఉన్న ఈ ముగ్గును పలువురు చూసి ముచ్చట పొందారు.

## ఎంపీ అంబికాతో టిడిపి నేత గొర్రెల శ్రీధర్ భేటీ



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్;** అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ తాడేపల్లిగూడెం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్ నివాసం లో కనుమ పండుగ సందర్భంగా నాగలిని భుజానికెత్తుకొని సందడి చేశారు. అంబికా లక్ష్మీనారాయణ గతంలో తెలుగుదేశం పార్టీ పరిశీలకుడిగా అనంతపురం జిల్లాలో గొర్రెల శ్రీధర్ తో కలిసి పనిచేసిన సందర్భంగా మంచి స్నేహం కుదిరింది. ఇప్పుడు సంక్రాంతి నేపథ్యంలో పశ్చిమగోదావరి జిల్లాకు విచ్చేసిన అంబికా సత్యనారాయణ గొర్రెల శ్రీధర్ నివాసానికి రావడం జరిగింది. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి ఎడ్లబండితో ఉన్న రైతన్న మోమెంటో ఇచ్చి సత్కరించారు. అనంతరం విశ్వదుర్గేశ్వరి అమ్మ వారిని దర్శినం చేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో పాతూరి రాంప్రసాద్ చౌదరి, ఎరుబండి సతీష్, గొర్రెల శ్రీధర్ యువసేన సభ్యులు పెద్దయెత్తున పాల్గొన్నారు.

# రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు



**దెందులూరు,మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్,నూజి వీడు డీఎస్పీ కె.వి.వి. ఎన్.వి. ప్రసాద్ ఆదేశాలపై పేదవేగి ఇన్‌స్పెక్టర్ సిహెచ్. రాజశేఖర్,దెందులూరు ఎస్ఐ శివాజీ తమ సిబ్బందితో కలిసి రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు.ఏలూరు నుంచి జంగారెడ్డిగూడెం వెళ్లే ప్రధాన రహదారిపై వాహనాలు అధిక వేగంతో ప్రయాణించడం వల్ల ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ఆయా ప్రమాదకర ప్రాంతాల్లో ఇసుక డ్రమ్ములపై రేడియం స్టిక్కర్లు అతికించి, స్పీడ్ కంట్రోలర్‌లను ఏర్పాటు చేసి వాహనాల వేగ నియంత్రణకు చర్యలు తీసుకున్నారు.

ఈ చర్యల ద్వారా రహదారి ప్రమాదాలను తగ్గించడమే ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు.

రహదారి ప్రమాదాల్లో యువత,ముఖ్యంగా ద్విచక్ర వాహన దారులు ఎక్కువగా బాధితులవు తున్నారని పేర్కొంటూ, హెల్మెట్ ధరించడం తలకు భారం కాకుండా ప్రాణ రక్షణగా మారు తుందని ప్రతి ఒక్కరూ గ్రహించాలని ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం తమ స్వీయ భద్రతకేకాకుండా కుటుంబ భవిష్యత్తు రక్షణ కూ ఎంతో అవసరమని సూచించారు.

## 20 ఏళ్ల తర్వాత ఆల్ఫా స్కూల్ 10వ తరగతి విద్యార్థుల పునఃకలయిక



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** మార్టేరు ఆల్ఫా రెసిడెన్షియల్ స్కూల్ 2005--2006 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు తమ 20 సంవత్సరాల పునఃకల యిక వేడుకను శనివారం వెలగలేరు లోని శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ సుర్నీడి మురళీ మోహన్, కరస్పాండెంట్ సోడసాని గోవింద రాము ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాల జ్ఞాపకాలను నెమరువేసుకుని స్నేహబంధాలను పునరుద్ధరిం చుకున్నారు. ఉపాధ్యాయులకు సత్కారాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సమూహ ఛాయాచిత్రాలతో కార్యక్రమం ముగిసింది.

## సాయి క్యాలెండర్ ఆవిష్కరణ



**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక ఆదివారం పేట లో వేంచేసి ఉన్న శ్రీ షిరిడి సాయి ప్రేమ మందిరం ఆలయ వ్యవస్థాపకులు ఇసుక పల్లి తాతారావు (ఐటిఆర్) శ్రీ షిరిడి సాయి ప్రేమ మందిర్ తరఫున ప్రతీ సంవత్సరం వేయించే నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు ఈ ఆలయ అభివృద్ధికి పాటు పడుతున్న మన అధ్యక్షుల వారిని,మన సాయి సేవకులను అభినందించారు.

## గుర్తుకొస్తున్నాయి బాల్యం రోజులు



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** మండలం లంకలకోడేరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 1991-92 బ్యాచ్ 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు సందడి వాతావరణం లో జరిగినది. 34 సంవత్సరాల తరువాత బాల్య స్నేహితులు అందరూ వారి తరగతి గదులకు వెళ్లి గత స్మృతులను మననం చేసుకున్నారు. బడి ప్రంగణంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు సందడిగా గడిపారు,గురువులను సన్మానించారు,

## రైలు ఢీకొని యువతి మృతి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** రైలు పట్టాలు దాటుతున్న యువతిని రైలు ఢీకొనడంతో ఘటనా స్థలంలోని మృతి చెందింది. ఏలూరు నగరంలోని గొల్లాయిగూడెం ప్రాంతానికి చెందిన ఐ. ప్రియాంక (27)గా మృతురాలని గుర్తించారు. ఈమెకు ఇద్దరు సంతానం ఉన్నారు. శుక్రవారం రాత్రి సమయంలో ఆమె రామకృష్ణపురం వద్ద రైలు పట్టాలు దాటుతుండగా గుర్తుతెలియని రైలు ఢీకొంది. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు.

# పట్టాదారు పాస్ పుస్తకంలో తప్పులను సరి చేసుకోవాలి



**– రైతులకు జెసి రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశం**

**నరసాపురం,మేజర్‌న్యూస్:** పట్టాదారు పాసు పుస్తకాల్లో ఉన్న తప్పులను సరి చేసుకునేందుకు గ్రామ సభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చిట్టవరం గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన గ్రామ సభకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టాదారుపాసు పుస్తకాలలో ఉన్న తప్పులు సరిచేసుకునేందుకు రైతులు ముందుకు రావాలనిసూచించారు. దీనికోసం సంబంధితశాఖఅధికారులు నిర్వహిస్తున్న గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. భూ వివరాలు, ఖాతా సంఖ్య, సర్వే నంబర్, విస్తీర్ణం, యజమాని పేరు, ఫోటో తదితర అంశాల్లో ఏవైనా పొరపాట్లు ఉంటే వెంటనే సంబంధిత అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందాలంటే పాసు పుస్తకాల వివరాలు ఖచ్చితంగా ఉండటం తప్పనిసరి అని పేర్కొన్నారు. పాసు పుస్తకాలలో ఉన్న లోపాల వల్ల రైతులు పంట రుణాలు, రైతు భరోసా, బీమా వంటి ప్రయోజనాలు కోల్పోయే అవకాశముందని అన్నారు.సమస్యలను పరిష్కరించుకునేందుకు ప్రతి సోమవారం గ్రామ సచివాలయాల్లో జరిగే పీజీఆర్ఎస్ ద్వారా కూడా అర్జీలను దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి,అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసిరాజు, తహసిల్దార్ ఐతం సత్యనారాయణ, ఆర్.ఐ సురేఖ, వీఆర్వోలు, వీఆర్ఏలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మద్ది దేవస్థానంలో స్వామివారికి పంచామృత అభిషేకం




**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** మండలంలోని గుర్వాయిగూడెంలో శ్రీమద్ది ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో శనివారం ఆలయ ముఖ మండపం నందు స్వామివారికి పంచామృత అభిషేకం ఆలయ అర్చకులు,వేద పండితులు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మధ్యాహ్నం 3.30 గంటల వరకు వివిధ సేవల రూపేణా రూ.3లక్షల 10 వేల 510లు సమకూరిందని,అన్నదాన సత్రం నందు 3050 మంది భక్తులు అన్నదానం స్వీకరించారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్,కార్య నిర్వహణ అధికారిణి ఆర్ వి చందన తెలిపారు.

## సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్‌గా నక్క వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకారం



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** జంగారెడ్డిగూడెం న్యాయస్థానంలో స్పెషల్ జుడీసినల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్‌గా నియామకం పొందిన డాక్టర్ నక్క వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరించారు. న్యాయవాదులు పోలీస్ సిబ్బంది పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మెజిస్ట్రేట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చట్టానికి లోబడి తన కర్తవ్యాన్ని నిర్వహిస్తానని న్యాయవాదం ఉన్నతికి కృషి చేస్తానని తెలిపారు.

## కబడ్డీ విజేత జట్టుకు రూ.20వేలు బహూకరించిన వడ్డీ రఘురామ్



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్;** తాడేపల్లిగూడెం మండలం ఉప్పరగూడెం గ్రామంలో జైభీమ్ యువజన సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా శుక్రవారం రాత్రి కబడ్డీ పోటీలను ఘనంగా నిర్వహించారు. చేతులకు బహుమతులను అందజేసేందుకు ముఖ్య అతిథిగా తాడేపల్లి గూడెం వైఎస్ఆర్సీపీ ఇంచార్జ్ వడ్డి రఘురామ్ నాయుడు హాజరయ్యారు. వడ్డి రఘురామ్ కబడ్డీలో గెలుపొంది ప్రథమ స్థానం సాధించిన ఎంవిఆర్ జట్టుకు ట్రోఫీ అందజేశారు. విజేతలను ప్రోత్సహించేందుకు రూ.20వేలు ఆయన స్వంత నగదును బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా జై భీమ్ సభ్యులు మాట్లాడుతూ వడ్డిని ముఖ్య అతిథిగా పిలిచామే తప్ప వారి నుండి ఏమీ ఆశించలేదని అన్నారు. అయినప్పటికీ రఘురామ్ అన్న తన సొంత సొమ్ము రూ.20 వేలు బహుమతి ఇచ్చి మమ్మల్ని అందర్నీ ఆశ్చర్యంలో ముంచెత్తరన్నారు.

# వైసీపీ నేత సాల్మన్‌ను హత్య చేసిన టిడిపి నేతలను అరెస్ట్ చేయాలి




**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** గురజాల నియోజకవర్గం పిన్నెల్ల గ్రామానికి చెందిన వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మందా సాల్మన్ రాజు ను అతిదారుణంగా టిడిపి వర్గీయలు హత్య చేయడాన్ని నిరసిస్తూవైసీపీ ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు చిన్నం ఏడుకొండలు ఆధ్వర్యంలో మార్టేరు సెంటర్లో శనివారం నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వైసీపీ ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు ఏడుకొండలు మాట్లాడుతూ కూటమి పాలనలో దళితులపై దాడులు ఎక్కువయ్యాయని, ఇది దారుణం అని ఆరోపించారు. వైసీపీ దళిత నాయకులను అక్రమ అరెస్ట్‌లు చేయాలనే లక్ష్యంగా టిడిపి పని చేస్తుందని అన్నారు. మందా సాల్మన్ రాజు హత్య పూర్తిగా ప్రభుత్వ హత్య అని,సాల్మన్ రాజు డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలు వల్ల దళిత వ్యతిరేక నాయకుడు గా చంద్రబాబు చరిత్రలో నిలిచిపోతారని విమర్శించారు. దళిత సంక్షేమ నేత వైయస్ జగన్ ఒక్కరే అని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో వైసీపీ బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి గురుప్రసాద్,వైసీపీ ఎస్సి సెల్ నియోజకవర్గ కన్వీనర్ పిల్లి రుద్ర ప్రసాద్,చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు వీరా మల్లిఖార్జునరావు,జిల్లా కార్యదర్శి దిద్దే శ్రీను,జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమా మహేశ్వరరావు వైసీపీ యూత్ జిల్లా అధ్యక్షులు చిగురుపాటి సందీప్,వైసీపీ స్టూడెంట్ విభాగంరాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమనంపూడి సూర్య రెడ్డి, నియోజకవర్గం వైసీపీ సీనియర్ నాయకులుసుంకర సీతారామ్ కోట వెంకటేశ్వరరావు కర్రి వేణుబాబు సత్తి విష్ణు కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 19 నుండి 31 వరకు పశు ఆరోగ్య శిబిరాలు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈనెల 19 నుండి 31వ తేదీ వరకు పశు ఆరోగ్య శిబిరాలను జంగారెడ్డి గూడెం,కొయ్యలగూడెం మండలాల్లోని,గ్రామాలలో నిర్వహించ నున్నామని స్థానిక ప్రాంతీయ పశు వైద్య శాల సహాయ సంచాలకులు డాక్టర్ పి.ఎన్ వి శేఖర్ దొర శనివారం మీడియాకు తెలిపారు. ఈ శిబిరంలో పశువులకు వైద్య పరీక్షలు ఆవులు గేదెల్లో వచ్చే గర్భకోసవ్యాధులకు పశు వైద్య సహాయం,అన్ని పశువులకు డిఫార్మింగ్ మందులు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరాల్లో పశు బీమాపై రైతులకు అవగాహన కల్పించి, పశు బీమా చేయిస్తామని తెలిపారు. పశు బీమాను 85 శాతం. రాయితీతో 15శాతం రైతు వాటాగా రూ.30వేల వరకు ఆవు,గేదజాతి పశువులకు ఇన్సూరెన్స్ చేయించుకున్నట్లయితే పశువు చనిపోయినప్పుడు చనిపోయిన పశువు తాలూకు రైతు ఖాతాలోకి రూ. 30వేలు డైరెక్ట్ గా వేయడం జరుగుతుందని ఎడి డాక్టర్ శేఖర్ దొర తెలిపారు.

## గోవింద నామస్మరణతో మార్మోగిన పారిజాత గిరి ప్రదక్షణ



**జంగారెడ్డిగూడెం ,మేజర్ న్యూస్ :** స్థానిక గోకుల తిరుమల పారి జాత గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానానికి అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని,వివిధ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి, జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి గిరిప్రదక్షిణ,కంకణాలు ధరించి కాలినడకన కొండపైకి గోవింద నామస్మరణతో స్వామివారిని దర్శించుకున్నారు. నాని సెల్ నాగేశ్వరరావు స్వామివారికి సోషల్ మీడియాకు స్వామివారి సేవా కైంకర్యాలు భక్తులకు తెలియజేయటానికి సెల్‌ను విరాళంగా అందజేశారు. దాతలను ఆలయ అర్చకులు నల్లూరి రవికుమారాచార్యులు వేద ఆశీస్సులతో సన్మానించారని ఈవో కలగర శ్రీనివాస్ తెలిపారు. ఈరోజు జరిగిన పూజా కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అల్లూరి రామ కృష్ణ,సభ్యులు కన్నా కృష్ణ, కొప్పుల నాగ సురేంద్ర,ఆరేపల్లి నాని, ఒడిగళ్ళ శ్రీనివాస్ కుమారి, ప్రియాంక పాల్గొన్నారు. ఆలయానికి శనివారం ఆదాయం రూ.1,79,119 లు వచ్చిందని ఈవో కలగర శ్రీనివాస్ తెలిపారు.

## నేడు ఖమ్మంలో సిపిఐ శత వార్షికోత్సవాల ముగింపు సభ

**– ఏలూరు జిల్లా నుంచి 3వేల మందికి పైగా వెళ్లేందుకు ఏర్పాట్లు**




**ఏలూరు,మేజర్ న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత వార్షికోత్సవాల ముగింపు సందర్భంగా ఈ నెల 18న అంటే ఆదివారం ఖమ్మం నగరంలో జరుగుతున్న మహా ప్రదర్శన, బహిరంగ సభకు ఏలూరు జిల్లా నుంచి 3వేల మంది పార్టీ ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు తరలి వెళ్తున్నట్లు సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు తెలిపారు. ఖమ్మం సిపిఐ బహిరంగ సభ , ప్రదర్శనకు జిల్లా నుంచి వస్తున్న పార్టీ ప్రజాసంఘాల నాయకులు,కార్యకర్తలు ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంటకు వైరాకు చేరుకోవాలని, వైరా నుండి ఏలూరు జిల్లా వారంతా కలిసి వెళ్లాలని వారు కోరారు.ప్రదర్శన, బహిరంగ సభకు వచ్చే నాయకులు, కార్యకర్తలు మహిళలు ఎర్ర చీరలు,ఎర్ర షర్ట్‌లు ధరించి రావాలని వారి కోరారు. వచ్చేవారు ఎవరు వాహనానికి సంబంధించి ఆ వాహనంలో ఉన్న కార్యకర్తలకు భోజన ఏర్పాట్లు చేసుకోవాలని వారు తెలిపారు.

# వైసీపీ దళిత నేత సాల్మన్ మృతికి నిరసన



ఏలూరు, మేజర్ న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు ఏలూరులో శనివారం ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకపెయ్యి సుధీర్ బాబు, జిల్లా అధికార ప్రతినిధి జాన్ గురునాథ్ ఆధ్వర్యం లో ఏలూరు జిల్లా అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు, ఏలూరు నియోజకవర్గ ఇంచార్జీ మామిళ్ళపల్లి జయప్రకాష్ పాల్గొని పల్నాడు జిల్లా, పిన్నెల్లి గ్రామంలో, పచ్చమూకల దాడిలో చికిత్స పొందుతూ మృతి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సాల్మన్ అంత్యక్రియలు జరుపుటకు గ్రామంలోకి తీసుకువెళ్తున్నమృతదేహంనకుఇవ్వకపోవడం విచారకరమన్నారు.బంధువులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, అనుమతి ఇవ్వకుండా అంత్యక్రియలను అడ్డుకుంటున్న పోలీసు, ప్రభుత్వ, కూటమి నాయకుల, వైఖరికి నిరసనగా, ఏలూరు జిల్లా కేంద్రంలోని పాతబస్ స్టాండ్ సెంటర్‌లోని డా బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద శాంతియుతంగా నిరసన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు గుడిదేసి శ్రీనివాస్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు నెరుసు చిరంజీవి, నగర మహిళా అధ్యక్షురాలు జుజ్జువరపు విజయనిర్మల, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు డింపుల్ జాబ్,నగర క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు జేవియర్ మాస్టర్,పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## రసవత్తరంగా జాతీయస్థాయి కబడ్డి పోటీలు





నరసాపురం,మేజర్ న్యూస్: శ్రీ గోగులమ్మ తల్లి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. గత 38 ఏళ్లుగా సంక్రాంతి సందర్భంగా యువత చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా సంస్కృతి సాంప్రదాయాలను కాపాడేందుకు జాతీయ స్థాయిలో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈనెల 14న ఈ పోటీలను ప్రారంభించారు. దేశంలోని పంజాబ్, ఉత్తరప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, అస్సాం, కేరళ, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ ఆంధ్ర తదితర రాష్ట్రాలకు చెందిన మహిళలు, పురుషుల జట్లు ఈ పోటీలలో పాల్గొంటున్నాయి. అనేక దేశాలలో అంతర్జాతీయ స్థాయిలో బహుమతులు పొందిన క్రీడాకారులు కూడా నరసాపురంలో జరుగుతున్న పోటీలలో పాల్గొంటున్నారు. రాత్రి వేళల్లో పరిసర ప్రాంత గ్రామాలనుండి పెద్ద ఎత్తున కుటుంబ సమేతంగా తరలివచ్చి పోటీలను తిలకిస్తున్నారు. క్రీడాకారులకు, క్రీడాభిమానులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గోగులమ్మ ఉత్సవ కమిటీ ఏర్పాట్లు చేసింది.

సినీ ప్రముఖులు, వ్యాపారులు పెద్ద ఎత్తున హాజరై పోటీలను తిలకిస్తున్నారు. శనివారం వివిధ రాష్ట్రాల మధ్య జరిగిన పోటీ రస ఉత్తరంగా సాగింది.

క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ ఉండటంతో క్రీడాభిమానులు కేరింతలు కొట్టారు. ఈనెల 18 తో పోటీలు ముగుస్తాయని రాత్రి బహుమతుల ప్రధాన ఉత్సవ సభ నిర్వహిస్తామని మాజీ మంత్రి, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు తెలిపారు.

## ట్రాఫిక్ నియమాలు పాటించండి



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ : ఏ.ఎస్.పి సుస్మిత ఆర్ ఆదేశాల ప్రకారం స్థానిక సీఐ ఎంవి.సుభాష్, ఎస్ఐ వీరప్రసాద్,ట్రాఫిక్ ఎస్ఐ కుటుంబరావు వారి సిబ్బందితో శనివారం పట్టణంలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన చర్యలు చేపట్టారు.నెంబర్ ప్లేట్ లేని వాహనాలను గుర్తింపు,హెల్మెట్ వినియోగంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. పట్టణ పరిధిలో పోలీస్ అధికారులు ప్రత్యేక ట్రాఫిక్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలను గుర్తించి, వాహన యజమానులతో నెంబర్ ప్లేట్లను తప్పనిసరిగా ఏర్పాటు చేయించారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడుపుతున్న వారిపై జరిమానాలు విధించకుండా వారి ద్వారా తక్షణమే హెల్మెట్‌లు కొనుగోలు చేయించి సురక్షిత ప్రయాణం పై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సురక్షితమైన ప్రయాణాలు చేయాలని జంగారెడ్డిగూడెం ట్రాఫిక్ పోలీస్ శాఖ ప్రజలకు పిలుపునిచ్చింది.

# 1998-2001 ఎంసీఏ పూర్వ విద్యార్థులచే కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు



పెనుగొండ,మేజర్ న్యూస్: తమ విద్యాభ్యాసానికి పునాది వేసిన సంస్థకు తిరిగి సేవ చేయడం అభినందనీయమని సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్రరాజు అన్నారు. పెనుగొండలోని ఎస్వికెపి డాక్టర్ కెఎస్ రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల 1998--2001 ఎంసిఎ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు,అదే బ్యాచ్‌కు చెందిన అరవింద్ కళ్యాణ్ నేరెళ్ల (వర్ట్యూస్ ఎల్.ఎల్.సి, యుఎస్ఎ) సహకారంతో కళాశాలకు 30 నూతన కంప్యూటర్ సిస్టమ్స్, 30 కుషన్ చైర్లు, 12 కేవీ ఆన్‌లైన్ యూపీఎస్‌తో పాటు 16 బ్యాటరీలను విరాళంగా అందించి కంప్యూటర్ ల్యాబ్ ను ఏర్పాటు చేశారు.విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించాలనే లక్ష్యంతో ఈ ల్యాబ్‌ను ఏర్పాటు చేసినట్లు అరవింద్ కళ్యాణ్ నేరెళ్ల తెలిపారు.విద్యార్థులకు ఉపయోగపడే కంప్యూటర్ ల్యాబ్ ను ఏర్పాటు చేసినందుకు అరవింద్ కళ్యాణ్ నేరెళ్లను ,వారి మిత్ర బృందాన్ని అప్పటి ప్రిన్సిపాల్ గుబ్బల తమ్మయ్య అభినందించారు.భవిష్యత్ తరాలకు నాణ్యమైన కంప్యూటర్ విద్యను అందించడంలో ఈ ల్యాబ్ కీలక పాత్ర పోషించనుందని సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ కె.రామచంద్రరాజు పేర్కొన్నారు.ఎస్వికెపిలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు భవిష్యత్‌లో మంచి అవకాశాలు లభిస్తాయని, తమ శిష్యులు ఈ స్థాయికి ఎదగడం ఎంతో ఆనందంగా ఉందని ఎంసీఏ డైరెక్టర్ , ప్లేస్‌మెంట్ అధికారి డాక్టర్ సిహెచ్ శ్రీనివాసరావు తెలిపారు.ఈ నూతన ల్యాబ్‌ను కళాశాల ప్రెసిడెంట్ తాడి నాగిరెడ్డి, సెక్రటరీ ,కరెస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్ర రాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.వి. అప్పారావు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ తమ్మయ్య చేతుల మీదుగా ప్రారంభించారు.

## ఆయుధ డిపో పేరుతో రైతుల భూములు లాక్కుంటే చూస్తూ ఊరుకోం

### – ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు



కొయ్యలగూడెం,మేజర్ న్యూస్ : నేవీ ఆయుధ డిపో పేరుతో రైతుల భూములు బలవంతంగా లాక్కుంటే చూస్తూ ఊరుకోబోమని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ అన్నారు. శనివారం కొయ్యలగూడెం ప్రజాసంఘాల కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీలుగుమిల్లి మండలం వంకావారిగూడెంలో ఏర్పాటు చేయాలనుకున్న నేవీఆయుధ డిపోను అక్కడ ప్రజలు వ్యతిరేకించడంతో కొయ్యలగూడెం మండలం బోడిగూడెం,మంగపతి దేవి పేట గ్రామాల పరిధిలో ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడాన్ని సంబంధిత గ్రామాల రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని చెప్పారు.ఇప్పటికే ఈ గ్రామాల పరిధి రైతులు ఏలూరు కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారని, ఆందోళనలు చేపట్టారని గుర్తు చేశారు. రైతుల భూములను బలవంతంగా లాక్కుంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు రాంబాబు, సిఐటియు జిల్లా నాయకులు శుక్ల బోయిన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## జనవాణిని సద్వినియోగం చేసుకోండి : ఎంపీడీవో వెంకటలక్ష్మి



జీలుగుమిల్లి, మేజర్ న్యూస్: ఈనెల 20వ తేదీ మంగళవారం జనవాణి కార్యక్రమంలో శాసన సభ్యులు చిర్రి బాలరాజు పాల్గొంటారని ఎంపీడీవో కే వెంకటలక్ష్మి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రాంగణంలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు జనవాణి కార్యక్రమం నిర్వహిస్తారని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## రాయల్ వశిష్ట క్లబ్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయ జయంతి : చీరలు పంపిణీ




నర్సాపురం, మేజర్ న్యూస్ : స్థానిక జక్కం వారి వీధిలో మాజీ మున్సిపల్ చైర్మన్ అమ్మణి బాబ్జి ఇంటి వద్ద శ్రీకృష్ణదేవరాయ జయంతి శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పేద మహిళలకు వంగవీటి రాధా సతీమణివంగ వీటి పుష్పవల్లి చీరలు, విద్యార్థులకుబుక్స్ పెన్స్ సంక్రాంతి స్వీట్లు పంపిణీ చేశారు. రాయల్ వశిష్ట క్లబ్ అధ్యక్షులు జక్కం బాబ్జి సారజ్యంలో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో రాయల్ వశిష్ట క్లబ్, నర్సాపురం రాయల్ క్లబ్ జాతీయ రాయల్ క్లబ్ నాయకులు పాల్గొన్నారు.

జక్కం బాబ్జి మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయ జయంతి కార్యక్రమం సందర్భంలో పేదలకు చీరలు పంపిణీ కార్యక్రమం చేశామని, భావి తరాల మనుగడ కోసం మొక్కలు నాటామని, పలు సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, రాయల్ క్లబ్ జాతీయ కార్యదర్శి ప్రొఫెసర్ రంగినీడి సుబ్బారావు,ఆరేటి మృత్యుంజయరావు, దేవిరెడ్డి ధర్మారావు,తోట శ్రీధర్, కొప్పినీడి కుమార్, పావురాల బ్రదర్స్, అడ్డగల్ల భాను, విస్సా మాణిక్యాల రావు, ఇంటి ప్రభాకర రావు, కోలా రాంబాబు పలువురు రాయల్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి పారదర్శకంగా ప్రభుత్వ చర్యలు



**– రైతు హక్కులను కాపాడటమే లక్ష్యంగా పాస్ పుస్తకాలు పంపిణీ**

**ఆచంటమేజర్ న్యూస్ :** రైతులు తమ భూమికి సంబంధించిన వివరాలను పాసు పుస్తకాల ద్వారా సులభంగా తెలుసుకోవచ్చని జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం ఆచంట మండలం పెనుమంచిలి గ్రామ సచివాలయం వద్ద జరిగిన గ్రామ సభకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టాదారు పాసు పుస్తకములను పరిశీలించారు. గ్రామ సభకు హాజరైన రైతులతో ఆయన మాట్లాడారు. రైతులు యొక్క సందేహాలను నివృత్తి చేసి పలు సూచనలు సలహాలను తెలిపారు. గ్రామ సభ నుండి ఫోన్ ద్వారా నేరుగా ఒక రైతుతో మాట్లాడారు. గ్రామంలో గ్రామసభ పెట్టినట్లు మీకు తెలుసా, మీకు ఎంత భూమి ఉంది, పాసు పుస్తకము తీసుకున్నారా అని అడిగారు.

ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పారదర్శకంగా చర్యలు తీసుకుంటుంది అన్నారు. ఏవైనా సందేహాలు లేదా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులు సంప్రదించాలని సూచించారు. పాసు పుస్తకాలు తీసుకున్నవారు తప్పులు సరి చేయుటకు, ఇంకా పాసు పుస్తకములు లేని వారు పొందడానికి అర్జీలను పెట్టుకోని సర్వే చేయించుకోవాలన్నారు. అందరికీ మూడు నెలల లోగా పుస్తకాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆన్లైన్ విధానమును పరిశీలించారు. డ్రోన్ ద్వారా సర్వే చేసిన జి ఫోటోను (జి పి ఎస్) రైతుకు చూపించి.మీ స్థలం కరెక్ట్ గా ఉందా అని అడిగారు, ౦తులకు ఉన్న సమస్యలు తెలియజేస్తే వాటిని పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎం.సోమేశ్వరరావు, సిబ్బంది రైతులు, తదితరులు ఉన్నారు.

## మహిళలకు చీరలు,వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



**కలిదిండి /క్రైకలూరు, మేజర్ న్యూస్,** గ్రామాల్లో అభివృద్ధికి పేదరికం నిర్మూలనకు స్వచ్ఛంద సంస్థలు చాలా కీలకంగా పనిచేస్తున్నాయని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు అన్నారు. కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో తిరుమాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి పురస్కరించుకుని మహిళలకు చీరలు,వృద్ధులకు దుప్పట్లును ఫౌండేషన్ సభ్యులతో కలిసి పంపిణీ చేశారు.

అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ తిరుమాని ఫౌండేషన్ ద్వారా .విద్యార్థులకు పుస్తకాల పంపిణీ.ఆధ్యాత్మిక కార్యక్రమాలకు మజ్జిగ పంపిణీ వంటి కార్యక్రమాలు చేస్తున్నందుకు తిరుమాని ఫౌండేషన్ అభినందించారు. అలాగే భవిష్యత్తులో ఫౌండేషన్ ద్వారా మరిన్ని మంచి కార్యక్రమాలు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమాని ఫౌండేషన్ చైర్మన్ తిరుమాని గోపాలకృష్ణ. తిరుమాని నరసింహస్వామి. బస్వాని భూపతి మహేష్ వర్మ. తిరుమాని సత్యనారాయణ. తిరుమాని వెంకటేశ్వర రావు. బొమ్మిడి పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి నేపథ్యంలో 23 కేసులు నమోదు



**చాట్రాయి,మేజర్ న్యూస్** సంక్రాంతి పండుగ నేపథ్యంలో చాట్రాయి పోలీస్ స్టేషన్ పరిధిలో కోడిపందాలు పేకాటకు సంబంధించి 23 కేసులు నమోదు చేసినట్లు ఎస్ ఐ డి రామకృష్ణ తెలిపారు. ఇందులో 12 కోడిపందాలకు సంబంధించి 11 పేకాటకు సంబంధించి కేసులు ఉన్నాయన్నారు.

68 మందిపై కేసులు నమోదు చేయడంతో పాటు 780 కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ తెలిపారు. స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రామకృష్ణ హెచ్చరించారు.

# జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు అందజేసిన పితాని



**– ఎమ్మెల్యే పితానికి కృతజ్ఞతలు తెలిపిన జర్నలిస్టులు**

**పెనుగొండ,మేజర్ న్యూస్:** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆచంట నియోజకవర్గంలో పనిచేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు ఆచంట నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ ఇంటి పట్టాలను అందజేశారు.కొమ్ముచిక్కాల గ్రామంలో తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జర్నలిస్టులకు ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ సమాజంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొస్తూ నిరంతరం సేవలందిస్తున్న జర్నలిస్టుల సంక్షేమం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందన్నారు. విలేకరులు తమ విధులను నిస్వార్థంగా నిర్వర్తిస్తున్నారని, వారి కుటుంబాలకు భద్రత, స్థిర నివాసం కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ గృహ పట్టాల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తున్నామని జర్నలిస్టులు కూడా ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా విలేకరుల సంక్షేమానికి తన వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ప్రజాస్వామ్యంలో జర్నలిస్టులు 4వ స్థంభంగా వ్యవహరిస్తూ సమాజాన్ని సరైన దిశలో నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.

ప్రజాసమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చే బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తున్న జర్నలిస్టుల శ్రేయస్సును కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుండి కాపాడుతుందని స్పష్టం చేశారు.ఇంటి పట్టాలు అందుకున్న జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే పితాని సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలియజేస్తూ తమ చిరకాల కోరిక నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంతో విలేకరుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసింది.

## బహుభాషా కవి సమ్మేళనంకి 'ఎమ్మార్వీ' ఎంపిక



**పెనుగొండ ,మేజర్ న్యూస్:** పెనుగొండకు చెందిన కవి, శతాధిక కథా రచయిత ఎం ఆర్ వి సత్యనారాయణ మూర్తి బెంగుళూరులో ఈనెల 18న జరిగే తెలుగు,తమిళ,కన్నడ, మలయాళం భాషా సమ్మేళ నంలో పాల్గొనడానికి ఎంపికయ్యారు.కర్ణాటక తెలుగు రచయితల సమాఖ్య నిర్వహించే బహుభాషా కవి సమ్మేళనంలో పాల్గొనవలసినదిగా సంస్థ అధ్యక్షులు డాక్టర్ బి.మాల్యాద్రి ఆహ్వానం పంపారని మూర్తి విలేకరులకు తెలిపారు. 300 కు పైగా కవితలు రచించి, వంద కవి సమ్మేళనాలలో,మూడు అంతర్జాతీయ కవి సమ్మేళనాలలో పాల్గొన్న మూర్తి పలు కవితా సంపుటిలు వెలువరించారు.బెంగుళూరు లో ఇండో ఆషియన్ అకాడమీలో జరిగే ఈ కవి సమ్మేళనంలో పాల్గొని సంస్థ అందించే సంక్రాంతి సాహితీ అవార్డు కూడా అందుకుంటానని మూర్తి తెలిపారు. 30 గ్రంధాలు రచించిన మూర్తికి ఈ గౌరవం లభించడం పట్ల స్థానిక ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## పెద్ద గోపురంలో లీలా కళ్యాణం



**పాలకొల్లు,మేజర్ న్యూస్ :** శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు శనివారం లీలా కళ్యాణ మండపం నందు లీలా కళ్యాణం జరిగింది. ఈ కార్యక్రమం నందు ఆలయ చైర్మన్ మీసాల రామచంద్ర రావు , ఆలయ సూపరింటెండెంట్ వాసు పాల్గొన్నారు.

## అప్పులు తీర్చలేక వ్యవసాయ అధికారి ఆత్మహత్య

**ఏలూరు,మేజర్ న్యూస్ :** అప్పులు తీర్చలేక వ్యవసాయ అధికారిగా పనిచేస్తున్న వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఏలూరు తంగెళ్ళమూడి లోని పుష్పలీల నగర్ ప్రాంతానికి చెందిన గోగులమూడి రాజు (53) వ్యవసాయ అధికారిగా పనిచేస్తున్నాడు. మద్యానికి బానిస కావడంతో ఉద్యోగానికి వెళ్లడం లేదు. ఈ క్రమంలోనే అతను అప్పులు చేశాడు. అప్పుల బాధ భరించ లేక ఈ నెల 15వ తేదీన పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేయగా గమనించిన భార్య ఏలూరు ఆసుపత్రికి తరలించింది. మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించగా అతను చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు.టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అగ్ని ప్రమాద బాధితుడికి సహాయం



**వేలేరుపాడు,మేజర్ న్యూస్ :** ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయి సర్వం కోల్పోయిన బాధితుడికి రేపాక గొమ్ము గ్రామానికి చెందిన చందా కనకారావు ఆధ్వర్యంలో చనుపల్లి నాగమ్మ జ్ఞాపకార్థం ఆమె మనవరాళ్లు దుర్గా పూజిత,సింధుశ్రీ 4 వేల రూపాయల నగదు,బియ్యం నిత్యావసర సరుకులు శుక్రవారం అందజేశారు.మండలంలోని గాలి గుంపు గ్రామానికి చెందిన గాలి చంద్రరావు ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధమవడంతో కట్టుబట్టలతో చంద్రరావు కుటుంబం మిగలడంతో దాతలు స్పందించారు.

# మాజీ సిఎం జ్యోతి బసు స్ఫూర్తితో మతోన్మాదంపై పోరాడాలి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** సిపిఎం పూర్వ పోలిట్ బ్యూరో సభ్యుడు, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి జ్యోతి బసు స్ఫూర్తితో మతోన్మాదంపై పోరాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డిఎన్విడి ప్రసాద్ జిల్లా కమిటీ సభ్యులు గుడిపాటి నరసింహారావు అన్నారు జ్యోతి బసు 16వ వర్ధంతి సందర్భంగా సిపిఎం జిల్లా కార్యాలయం ఉద్ధరాజు రామం భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా జరిగిన సభకు సిపిఎం నగర కమిటీ సభ్యులు ఎం ఇస్సాక్ అధ్యక్షత వహించారు

ఈ సందర్భంగా ప్రసాద్ నరసింహారావు మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్లో 12 లక్షల ఎకరాలు భూ సంస్కరణల ద్వారా పేదలకు పంచిన గొప్ప పరిపాలన దక్షకుడని కొనియాడారు బెంగాల్లో మతతత్వ శక్తులను నిలువరించడంలో రైల్వే కార్మికుల తరపున పోరాటంలో జ్యోతిబసు సేవలు ఎనలేనివని అన్నారు 1957 లోనే బెంగాల్ మంత్రిగా తర్వాత కాలంలో ఉపముఖ్యమంత్రిగా 77 నుండి 23 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా జ్యోతి బస్సు ప్రజా రంజకంగా పరిపాలన సాగించారని చెప్పారు మూడుసార్లు ప్రధానమంత్రిగా అవకాశం వచ్చినప్పటికీ పార్టీ నిర్ణయానికి కట్టుబడి క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి పంపన రవికుమార్ నగర కమిటీ సభ్యులు వైఎస్ కనకారావు నాయకులు గేదెల శివకుమార్ జి కోటేశ్వరరావు అమర్ కుమార్ నాగేంద్ర మీసాల సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిసి బస్సులో 10 కాసుల బంగారం చోరి





**పాలకొల్లు,మేజర్ న్యూస్:** బస్టాండు రద్దీగా ఉండడంతో ఇద్దరు మహిళ ప్రయాణికుల బ్యాగు నుంచి 10 కాసుల బంగారం దొంగలు తస్కరించారు,దీంతో పట్టణ పోలీస్ స్టేషన్లో వారు ఫిర్యాదు చేశారు,ఆర్టీసీ బస్సును పోలీస్ స్టేషనన్‌కు తీసుకువచ్చి తనిఖీ నిర్వహించారు, ముగ్గురు ప్రయాణికులు గా బస్టాండ్‌లో బస్సు ఎక్కి వెంటనే బస్సు దిగిపోయారని,ఎందుకు దిగుతున్నారని కండక్టర్ ప్రశ్నించగా పూలపల్లిలో ఆగదని దిగిపోతున్నామని సమాధానం చెప్పారని వారిపై అనుమానం వ్యక్తం చేశారు, పోలీసులు తనిఖీ నిర్వహిస్తున్నారు, సంక్రాంతి పండుగ సందర్భంగా ఏలూరు నుండి అమ్మగారింటికి వచ్చి అనంతరం ఏలూరు తిరుగు ప్రయాణంలో ఈ విధంగా జరిగిందని మహిళలు తాళ్లూరి సాయి పద్మజ,పోలిశెట్టి అరుణకుమారి వాపోయారు.

# మాదిగ సంక్షేమ సంఘానికి ఫ్రీజర్ బాక్స్ బహుకరణ



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** జంగారెడ్డిగూడెం మాజీ సర్పంచ్ దివంగత తల్లాడ సత్తిపండు జయంతి సందర్భంగా స్థానిక మాదిగ సంక్షేమ సంఘానికి ఆయన కుమార్తె గీతా నారాయణ రూ.70వేలు ఫ్రీజర్ బాక్స్‌ను బహూకరించారని మున్సిపల్ వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు (అంజి) మీడియాకు తెలిపారు.100 మంది మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా గీతా నారాయణ మాట్లాడుతూ పట్టణంలోని మాదిగ సంక్షేమ సంఘానికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తల్లాడ నేతాజీ శ్రీనివాస్,కౌన్సిలర్ పిపిఎన్ చందర్రావు,అయినల రమణమూర్తి (మానవత మూర్తి),నేకూరి కిషోర్,మాజీ జడ్పిటిసి ముప్పిడి శ్రీనివాసరావు, డొక్కా లక్ష్మణ,తదితరులు పాల్గొన్నారు.

# పాలమడుగు గ్రామంలో ఘనంగా ప్రారంభమైన క్రీడా పోటీలు



ఎటపాక, మేజర్ న్యూస్ : పోలవరం (రంపచోడవరం )జిల్లా ఎటపాక మండలం పాలమడుగు గ్రామ పరిధిలో పర్షిక వైశాలి జ్ఞాపకార్థంగా క్రీడా పోటీలు వాలీబాల్ మరియు ఆర్చరీలను వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు బొల్ల పుల్లయ్య, టీడీపీ రాష్ట్ర నాయకులు ముచ్చా శ్రీనివాస్, ఏటిఏ మండల అధ్యక్షుడు కాకరాజు, అపక రమేష్ (పీడీ)చే శనివారం క్రీడా పోటీలను ప్రారంభించడం జరిగింది. ముందుగా మీడియం సురేష్ అధ్యక్షతన ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది.

అపక రమేష్ ద్వారా క్రీడా జెండాను ఎగరవేసి క్రీడలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర నాయకులు ముచ్చా శ్రీనివాస్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, క్రీడలలో ముందుండాలని సూచించారు. ఏటీఏ మండల అధ్యక్షులు కాకరాజు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక ఆరోగ్యాన్ని కలిగిస్తాయని అన్నారు. యువత చదువుతోపాటు క్రీడలు అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఇటి లక్ష్మణ్, సవలం ముత్తయ్య, సోంది రమేష్, వెంకటేష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సయ్యద్ బాయాజీద్ దర్గాను సందర్శించి దీవెనలు పొందాలి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ఎంతో పేరు ఉన్న సయ్యద్ బాయాజీద్ మహాత్ములవారి దర్గాను ప్రజలందరూ సందర్శించి మహాత్ములవారి దీవెనలు పొందాలని నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్ ఎం ఆర్ పెదబాబు అన్నారు. ఏలూరు కోటదిబ్బ పై ఉన్న హజారత్ సయ్యద్ బాయాజీద్ మహాత్ముల వారి దర్గా వద్ద జరుగుతున్న ఉరుసు మహోత్సవాల్లో భాగంగా ముఖ్యమైన కవ్వాలి ప్రోగ్రాం రోజు శుక్రవారం నగర పాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉరుసు మహోత్సవాలు సందర్భంగా ఏలూరు కోటదిబ్బ పై ఉన్న సయ్యద్ బాజీ దర్గా దర్శించుకోవడానికి రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది ప్రజలు తరలి వస్తారన్నారు. అనారోగ్యంతో ఉన్నవారికి సయ్యద్ బాజీ వారి దర్గా నుండి తీసుకువెళ్ళి కట్టిన తావీదుతో ఆరోగ్యంగా ఉంటారని ప్రజల నమ్మకం అని ఎస్ఎంఆర్ పెదబాబు అన్నారు. తొలుత దివ్యశ్రీ షేక్ ఇబ్రహీం కుమారులు ప్రభుత్వ ఖాజీ షేక్ హుస్సేన్, షేక్ షాబీర్ హుస్సేన్,షేక్ షబీర్ హుస్సేన్ ల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి ఎస్ ఎం ఆర్ పెదబాబు ద్వారా మహాత్ముల వారికి చాదర్ సమర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబ్బన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# 19 నుండి 31 వరకు పశు వైద్య శిబిరాలు : ఎడి సాయి బుచ్చారావు

**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** పాడి రైతుల శ్రేయస్సు కోసం పశు ఆరోగ్య శిబిరాలను ఈ నెల19 నుండి 31 వరకు నిర్వహిం చడం జరుగుతుందని రైతులు ఈ శిబిరాలను ఉపయోగించు కోవాలని పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సాయిబుచ్చారావు కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో పశువుల ఆరోగ్య రక్షణ, రోగ నిర్ధారణ, టీకాలు, పోషకాహార సూచ నలు, ఉచిత మందుల పంపిణీ వంటి సేవలు ఈ శిబిరాలలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. పశువుల ఆరోగ్యం కాపాడటం ద్వారా పాల ఉత్పత్తి పెరగడం, రోగ నివారణ రైతుల ఆర్థిక భారం తగ్గడం జరుగుతుంది అదేవిధంగా, పశు భీమాకు ప్రభుత్వం 85శాతం సబ్సిడీ నందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఒక్క పశువుకు రూ.30వేల వరకు భీమా రక్షణ లభిస్తుందని అన్నారు. ఈ పశు భీమా ద్వారా రైతు కుటుంబాలు అనుకోని పశు నష్టాల నుండి ఆర్థికంగా రక్షణ పొందుతాయి.అందువల్ల రైతు సోదరులు పశు ఆరోగ్య శిబిరాల్లో తప్పనిసరిగా పాల్గొని,పశు భీమా చేసుకొని ఈ విలువైన ప్రభుత్వ సదుపాయాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు. పాడి రైతులకు చేరే విధముగా పాత్రికేయులు సహకరించ వలసినదిగా మనవి చేస్తున్నాను.

## జగన్మోహిని కేశవస్వామి అన్నదాన పథకానికి విరాళాలు

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ర్యాలీ జగన్మోహిని కేశవస్వామి నిత్య అన్నదాన పథకానికి శనివారం విజయవాడకు చెందిన బి.వి.ఎస్. ఫణి కిరణ్ రూ.10,116లు; హైదరాబాద్‌కు చెందిన జి.వెంకట ఆదిత్య శర్మ రూ.10,116లు; విశాఖపట్టణంకు చెందిన వైధన హర్షిత్ రూ.10,116లు విరాళంగా సమర్పిం చారు. వీరికి అర్చకులు ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించారు. దాతలకు ఈవో భాగవతుల వెంకట రమణ మూర్తి, సిబ్బంది స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

## ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ బ్యాడ్మింటన్ క్రీడ పోటీలకు అంపైర్‌గా సాయిబాబు

**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా తొండంగి మండలం సీతారామపురం గ్రామానికి చెందిన సువర్ణం సాయిబాబు కేఎల్ యూనివర్సిటీ విజయవాడలో 17వ తేది నుండి 21వ తేది వరకు జరగనున్న ఆల్ ఇండియా యూనివర్సిటీ బ్యాడ్మింటన్ మెన్ క్రీడా పోటీలకు అంపైర్‌గా సాయిబాబు నియమితులైనట్లు తెలియచేశారు. సాయిబాబు మాట్లాడుతూ ఈ ఆల్ఇండియా ఇంటర్ యూనివర్సిటీ బ్యాడ్మింటన్ క్రీడ పోటీలు మన రాష్ట్రంలో నిర్వహించడం చాలా సంతోసం అని అదేవిధంగా నాకూ అంపైర్‌గా అవకాశం దక్కడం ఆనందంగా భావిస్తున్నట్లు మరి యు ఇంతకు ముందు జాతీయ స్థాయిలో జరిగిన టోర్నమెంట్స్‌కు అంపైర్‌గా చేసినట్లు తెలిపారు. ఈ టోర్నమెం ట్‌లో మన దేశం నలుమూలల ఉన్న జాతీయ స్థాయి క్రీడాకా రులు వారి వారి విశ్వవిద్యాలయాలకు ప్రాతినిధ్యం వహిస్తూ వారి క్రీడను ఇక్కడ ప్రదర్శిస్తారు. ఈ టోర్నమెంట్‌లో 16 యూని వర్సిటీల నుండి క్రీడాకారులు పాల్గొంటున్నట్లు సమాచారం.

## శ్రీ సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి రూ.2 లక్షలు విరాళం



**అన్నవరం,మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి సన్నిధిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి రాజమండ్రి వాస్తవ్యులు బొమ్మన ఈశ్వరరావు రూ.1,00,116లు విరాళంగా దేవస్థానం పిఆర్ఓ అనకాపల్లి ప్రసాద్‌కు అందజేశారు. దీనిపై వచ్చే వడ్డీతో మార్చి 1వ తారీఖున అన్నదానం జరిపించాలని దాత కోరినారు. ఇంకొక దాత అనంతపురం వాస్తవ్యులు కలవల గౌతం జయశ్రీ దంపతులు శ్రీ స్వామివారి అన్నదాన పథకానికి రూ.1,00, 116లు విరాళంగా పిఆర్ఓ అనకాపల్లి ప్రసాద్‌కు అందజే శారు. దీనిపై వచ్చే వడ్డీతో అక్టోబర్ 17వ తారీఖున అన్నదానం జరిపించవలసిందిగా దాత కోరినారు. దేవస్థానం అధికారులు దాతలను అభినందించారు.

# టి.నర్సాపురం జడ్‌పి హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**– ఉపాధ్యాయులకు ఘనంగా ఆత్మీయ సత్కారాలు**



**టి.నర్సాపురం,మేజర్ న్యూస్ :** టి.నర్సాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 1995- 96 బ్యాచ్ 10వ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం పాఠశాల ఆవరణలో ఘనంగా జరిగింది. ముందుగా ఉపాధ్యాయులతో కలిసి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం అనంతరం పాఠశాల ఆవరణలో ఉన్న సరస్వతి దేవి అమ్మవారి విగ్రహానికి పూలమాలలు వేసి లాంఛనంగా కార్యక్రమాన్ని ప్రారంభించారు తమకు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను పూలమాల, శాలువా,పూల మొక్క, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. విద్యార్థి దశలో ఉపాధ్యాయులతో తమ సహచర విద్యార్థి విద్యార్థులతో తమ అనుభవాలను పంచుకున్నారు జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు,జిల్లా డిప్యూటీ ఫైర్ ఆఫీసర్ స్థాయికి ఎదిగి చీరాలలో పనిచేస్తున్న పూర్వ విద్యార్థి వీరంకి రామకృష్ణ యూనిఫాంలో ఉపాధ్యాయులకు గౌరవపూర్వకంగా సెల్యూట్ కొట్టి కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయుడు ఏ మధుసూదన్, పీవీ రమణ మూర్తి,కందుల రఘునాథరెడ్డి,అరిగల శ్రీనివాస్ రావు మాట్లాడుతూ అజ్ఞానమనే అంధకారాన్ని తొలగించి జ్ఞానమనే వెలుగును నింపే ఆధునిక దేవాలయాలు పాఠశాలలనీ అలాంటి పాఠశాలలో చదువుకొని క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి ఎదిగి పట్టుదలతో తమ కుటుంబాలను కూడా తీర్పు దిద్దుకుంటున్న తమ విద్యార్థులను చూసి తనకు ఎంతో గర్వంగా ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కార్యక్రమం నిర్వాహకులు సయ్యద్ అన్వర్,పరిమి కళ్యాణ్ కుమార్, కొరివి నాగేశ్వరరావు, వీరంకి రామకృష్ణ, రాచప్రోలు రత్నంరాజు,రాజు,బత్తుల సతీష్, నల్లూరి శేషు, చిలుకూరి కృష్ణ ప్రసాద్, పరసా రాంబాబు, నిమ్మగడ్డ శ్రీనివాస్,ఆర్ జేమ్స్,రెడ్డి శ్రీదేవి, చేబోలు పుష్పలత, పెద్దిన ప్రవీణ,రాజేశ్వరి, ఆచంట వరలక్ష్మి, వాసిరెడ్డి మణికుమారి,కే విజయ,రాచప్రోలు ప్రమీల,బి విజయ, కళ్యాణి, వెంకమ్మ, కే పెంటమ్మ, అనిత, విమల కుమారి,తదితరులు పాల్గొన్నారు.

# తడికమళ్ళ వారి కుటుంబ సభ్యుల ఆత్మీయ కలయిక



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** మండలంలోని లక్కవరంలో కనుమ పండుగ రోజున స్వర్గీయ తడికమళ్ళ వీరభద్ర అప్పల నరసింహారావు కుటుంబ సభ్యులందరూ వారి పామాయిల్ తోటలో ఆత్మీయ కలయికతో,ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. నరసింహారావు కుమారులు,కుమార్తెలు, అల్లుళ్ళు, కోడళ్ళు,వియ్యంకులు, తోడల్లుళ్ళు సుమారు 100 మందికి పైగా సంక్రాంతి సంబరాలు చేసుకున్నారు. దేశ విదేశాల నుండి ప్రతి ఏటా తడికమళ్ళ నరసింహ కుటుంబ సభ్యులు గత 10 సంవత్సరాల నుండి కనుమ పండుగ రోజున కలుసుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఆయన పెద్దల్లుడు,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ జయ్యరపు శ్రీరామ మూర్తి కూడా వారి కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. వీరందరికీ నరసింహ కుమారులైన గోపాలరావు, రాంబాబు,తారకం స్వాగతం పలికి గౌరవించారు.

## మాజీమంత్రి తానేటి వనితని కలిసిన వైసిపి ఇన్‌చార్జ్ వడ్డీ రఘురాం



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్;** తాడేపల్లిగూడెంలో మాజీ హోం మంత్రి తానేటి వనితని వారి స్వగృహంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జ్ వడ్డి రఘురామ్ నాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మాజీ కొప్పులవెలమ కార్పొరేషన్ డైరెక్టర్ గొర్రెల శ్రీనివాస్, వైసీపీ నాయకులు మాకరాజు సతీష్, కలిశెట్టి తాతారావు, నల్లిమిల్లి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్‌పిని సత్కరించిన జిల్లా ఎన్‌జిఓ నాయకులు







**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ ఏలూరు జిల్లా అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్‌పి ప్రతాప్ శివ కిషోర్‌ని కలిసి శాలువాతో సత్కరించి మొక్కని ఇచ్చారు.ఇటీవల జిల్లా ఏపీ ఎన్జీజివోస్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా గెలిచి జిల్లా అధ్యక్షుడుగా చోడగిరి శ్రీనివాస్,కార్యదర్శి నెరుసు రామరావు ఎన్నికైన విషయాన్ని ఎస్‌పికి తెలిపి రాష్ట్ర ఎన్జీజివోస్ డైరీ ని,మెమోంటో ఇచ్చి జిల్లా ఏపీ ఎన్జీజివోస్ గోడ కాలమానిని ఎస్పీతో ఆవిష్కరణ చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర జెఏసి అసిస్టెంట్ సెక్రటరీ జనరల్ ఆర్ఎస్ హరనాథ్,ఏలూరు తాలుకా అధ్యక్షుడు గొన్నూరి శ్రీధర్ రాజు,జిల్లా కోశాధికారి పమిడిముక్కల శ్రీనివాస్,కార్యనిర్వాహక కార్యదర్శి దావాల నరేంద్ర బాబు,ఎన్జీవోస్ నాయకులు కప్పల సత్యనారాయణ,పూడి శ్రీనివాస్,కె ఎస్ ఆర్ మోహన్,గంగాధర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో గత ఒకటిన్నర ఏడాదిగా అద్భుతమైన పోలీసింగ్ ద్వారా ప్రజలు కు మెరుగైన సేవలును అందిస్తున్నారని..ఎస్పీకి కితాబిచ్చారు.తదుపరి కొయ్యలగూడెం గ్రామంలో ఎన్జీవోస్ ,ఆఫీసర్స్ కి చెందిన సుమారు 700 గజాల స్థలాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ఆక్రమించి అక్కడ ఒక రేకుల షెడ్ వేసి ఉద్యోగ సంఘ నాయకులుని గానీ.సంబంధించిన అధికారులును ఆస్థలంలోనికిరాకుండా అడ్డుకొంటున్నారని ,గతంలో ఈ విషయం పై అర్జీ ఇచ్చామని శ్రీనివాస్ ఎస్పీకి తెలిపిన వెంటనే సంబంధిత పోలీసు అధికారులు ని లైన్ లోకి తీసుకొని ఉద్యోగుల స్థలాన్ని ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

## యోగా గురువు కరిబండికి అరుదైన గౌరవం




**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం ఆరా ఫౌండేషన్ యోగా గురువు కరిబండి రామకృ ష్ణకు అరుదైన గౌరవం దక్కింది. అంతర్జాతీయ ప్రకృతి చికిత్స సంస్థ దేశంలో ప్రకృతి డాక్టర్స్ మేనేజ్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాంకి వంద మందిని ఎన్నుకొని వారికి వివిధ అంశాలపై తర్ఫీదును అందించి ప్రపంచవ్యాప్తంగా సహజ సిద్ధంగా వివిధ పద్ధతుల్లో అనారోగ్య సమస్యలను దూరం చేసే విలువైన సమాచారాన్ని తెలియజేస్తారు. యోగా ద్వారా చేసే చికిత్సతో పాటు ఐఎన్ ఓ అందించే విలువైన సమాచారం కూడా ఉపయోగపడుతుంది. ఐఎన్ఓ గుర్తించిన 100 మందిలో ఆరా ఫౌండేషన్ యోగా గురువు కరిబండి రామకృష్ణకు అవ కాశం కల్పించడంతో వారి బృందం ఆరాఫౌండేషన్లో అభినందించారు.

## ఘనంగా లక్ష్మీవారపు పేటలో జాతర ఉత్సవాలు



**ఏలూరు,మేజర్‌న్యూస్:** స్థానిక లక్ష్మీవారపు పేట జాతర కొలుపుల కమిటీ వారి ఆధ్వర్యంలో జాతరలో భాగంగా అమ్మ వారికి తెల్లవారుజాము నుండి ప్రత్యేక పూజలను నిర్వహిం చారు. స్టేడియం సెంటర్లో కొలువులో కొలువై ఉన్న శ్రీ గంగా నమ్మ అమ్మ వారిని మంగళ వాయిద్యాల నడుమ ప్రత్యేక వాహ నానికి వివిధ రకముల పుష్పాలతో అందంగా అలంకరించి బేత బూతల కళాకారులు, ఆదివారపు పేట శ్రీ షిరిడి సాయి ప్రేమ్ మందిర్ మహిళా కోలాట బృందంచే కోలాటం నృత్య ప్రదర్శన, శివ పార్వతులతో అఘోరీల నృత్య ప్రదర్శన,కన్నెలతో డాన్స్,తీ న్మార్ డప్పులతో నగర పురవీధులలో అమ్మవారిని పాదయాత్రగా సంచరించరు.అమ్మవార్లకు,పోతురాజు బాబు ఘటాలకు నగరపుర ప్రజలు పసుపు నీరు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ట్రాఫిక్ నిబంధనలపై పోలీసుల అవగాహన



**కొయ్యలగూడెం,మేజర్ న్యూస్ :** పోలవరం డీఎస్పీ ఎం వెంకటేశ్వరరావు ఆదేశాలపై ఇన్స్పెక్టర్ బాల సురేష్ బాబు ,కొయ్యలగూడెం ఎస్ఐ చంద్ర శేఖర్ సిబ్బందితో కొయ్యలగూడెంలో శనివారం వాహనదారులకు ట్రాఫిక్ నియమ నిబంధనల పై అవగాహన చర్యలు కల్పించారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాల గుర్తించి వాహనదారులుతో వాహనాలపై నెంబర్ ప్లేట్‌లు ఏర్పాటు చేయించారు. హెల్మెట్ వినియోగం పై అవగాహనను కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇన్స్పెక్టర్ బాల సురేష్ బాబు కొయ్యలగూడెం ఎస్ఐ చంద్ర శేఖర్ పోలీస్ సిబ్బందితో కలిసి కొయ్యలగూడెం పరిధిలో వాహన తనిఖీలు నిర్వ హించారు.ఈ తనిఖీలలో నెంబర్ ప్లేట్‌లేని ద్విచక్ర వాహనాలను గుర్తించి, వాహన యజమానులకు నెంబర్ ప్లేట్ తప్పని సరిగా ఏర్పాటు చేయించారు. హెల్మెట్ ధరించ కుండా వాహనాలు నడుపుతున్న వారిపై జరిమానాలు విధించకుండా తక్షణమే హెల్మెట్లు కొనుగోలు చేయించి సురక్షిత ప్రయాణంపై అవగాహన కల్పించారు.